# కర్నూలు | నంద్యాల వార్త

18 సెప్టెంబర్, 2024 బుధవారం పేజీలు 4


## ప్రతి ఒక్కరు స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో భాగస్వాములు కండి

**- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని ఈ నెల 17వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు నిర్వహించే స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ప్రజలు అందరు భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా పిలుపు నిచ్చారు. మంగళవారం నంద్యాల పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంధర్భంగా కలెక్టర్, ఎమ్మెల్సీ ఇషాక్‌బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిషా ప్రజలచే ప్రతిజ్ఞ చేయించి పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో ప్రజలందరు భాగస్వాములు కావాలన్నారు. మన చుట్టూ పరిసర ప్రాంతాల పరిసుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి తమ వంతు భాధ్యత స్వీకరించాలన్నారు. నీరు నిల్వ ప్రదేశాలను గుర్తించివాటిన శుభ్రం చేయడంతో పాటు మొక్కలు నాటి వాటిని సంరక్షించే భాధ్యతను తీసుకోవాలన్నారు. ఇక్కడ చెత్త వేయరాదన్న భావన అందరిలో కలిగేలా ఉంచాలన్నారు. చెత్త నుండి సంపద తయారు అయ్యే కేంద్రాలపై ప్రజలలో విస్తృతమైన అవగాహన కలిగించాలన్నారు. షాపింగ్ కాంప్లెక్స్‌లు, దుకాణాలు రోడ్లపై చెత్త వేయడం, ఇళ్ళలోని చెత్తను శుభ్రపరిచి కాలువలలో వేయడం మానుకోవాలని ఆమె తెలిపారు. పారిశుధ్య సిబ్బంది అహర్నిశలు కృషి చేస్తున్నారని వాళ్ళ ఆరోగ్య రక్షణకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు చేస్తున్నామన్నారు. జిల్లాలో ప్రముఖ దేవాలయాలు, ఏకో టూరిజం ప్రదేశాలు ఉన్నాయని, ప్రక్క రాష్ట్రాల నుంచి నంద్యాలకు వచ్చే సందర్శకులకు ఆహ్లాదం, ఆనందం కలిగించేలా స్వచ్ఛతను పాటించాలని, నంద్యాల జిల్లాను స్వచ్ఛ జిల్లాగా మార్పు చేసేందుకు ప్రజలు, విద్యార్థులు భాగస్వాములు కావాలని కలెక్టర్ తెలిపారు.



## మిరప రైతు.. కంట్లో మంట..!

**- రైతులకు మిరప పంట కన్నీరు మిగిల్చింది**

**కొత్తపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్తః**
ఆరుగాలం కష్టపడి లాభాల పంట పండుతుందని సాగుచేస్తే పంటకు తెగుళ్లు సోకడం, ధర లేకపోవడంతో నష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నాయి. వర్షాభావం తట్టుకొని పెరిగినా పెట్టుబడి వ్యయం భరించి సాగుచేస్తే పెట్టిన పెట్టుబడులు చేతికి రాక మిరప రైతుకు కన్నీరే మిగిలింది. మంగళవారం కొత్తపల్లి మండలంలోని ఎదురుపాడు గ్రామంలో ప్రతాప్ అనే రైతు 2 ఎకరాల్లో మిరప పంటను దునే న్నారు. మిరప పంట సేద్యం, పిచికారి మందులు, ఎరువులు, కూలీల కోసం అప్పుచేసి రూ.1.50 లక్షల వరకు పెట్టుబడి పెట్టాను ఇప్పటి వరకు ఒక్కకాపు మాత్రమే తెచ్చాను. ఆ కాపులో రూ.10 వేలు మాత్రమే వచ్చాయి. ధర లేకపోవడంతో మిర్చి తెప్పక తెగుళ్ళతో ఆకు ముడతలు, ముడతలుగా మారడంతో చేసేది ఏమిలేక దున్నేస్తున్నానని రూ.2 లక్షలు నష్టం వాటిల్లిందని ఆ రైతు అవేదన వ్యక్తం చేస్తున్నారు.



# రాచరికపు పోకడలకు.. స్వస్తి..!

- సగటు మనిషికి అందుబాటులో సబ్-రిజిస్టర్..
- సబ్ రిజిస్ట్రార్‌కు ప్రత్యేక పోడియం తొలగింపు..
- ప్రజలకు చేరువగా ఉండేలా సీటింగ్..
- కొనుగోలు, అమ్మకందారులకు తగిన గౌరవం..
- స్నేహపూర్వకంగా ఉండేలా ప్రభుత్వ ఆదేశాలు..





"బ్రిటిష్ కాలం నాటి రాచరికపు వ్యవస్థకు కూటమి ప్రభుత్వం స్వస్తి పలికింది.. రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సమూల మార్పులకుశ్రీకారం చుట్టింది..న్యాయ స్థానాల్లో జడ్జి తరహాలో ఉండే సబ్‌రిజిస్టర్ పోడియాలను తొలగించాలని ఆదేశించింది.. సబ్ రిజిస్ట్రార్ అధికారి కూడా ఇతర అధికారుల తరహాలోనే సాధారణ సీటింగ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.. క్రయ, విక్రయదారులకు నిలుచునే బాధ నుంచి విముక్తి కల్పించింది.. వారికి రిజిస్ట్రార్ ఎదురుగానే కూర్చునే సౌకర్యం కల్పించింది.. అవసరమైతే మంచినీరు, తేనీరు, కాఫీలు కూడా అందించాలని ఉత్తర్వులు ఇచ్చింది..దీనికి సంబంధించి ఉత్తర్వులు విడుదలైన నేపథ్యంలో మంగళవారం నుండి జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ మార్పులు చోటుచేసుకున్నాయి.. దీంతోక్రయ, విక్రయదారు లకు రాచమర్యాదలు లభించనున్నాయి"..

**కోసిగి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**
సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఇకపై రాజరికపు పోకడాలు కనిపించవు.. న్యాయ స్థానాల్లో న్యాయమూర్తులు తరహాలో సబ్ రిజిస్ట్రార్‌లు కూర్చునే విధానానికి చెల్లు చీటి పలికేలా రిజిస్ట్రేషన్‌ల శాఖ నిర్ణయం తీసుకుంది.. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల రూపురేఖల మార్పునకు సంబందించి రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియా తాజా ఆదేశాలు జారీ చేసారు.. మంగళవారం నుంచే ఇవి అమలు లోకి వచ్చాయి.. పెద్ద కుర్చీలు, ఎర్రని బల్లలు, ప్రత్యేక పోడియం మాయమయ్యాయి.. సబ్‌రిజిస్టర్ కార్యాలయం సగటు మనిషికి అందుబాటులోకి వచ్చిందని చెప్పాలి.. ప్రజలకు చేరువగా పరిపాలన ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆకాంక్షల మేరకు స్టాంపులు, రిజిస్ట్రేషన్‌ల శాఖ ఈ కీలక నిర్ణయం తీసుకుంది.. రిజిస్ట్రేషన్‌కి వచ్చిన ప్రజలు కూర్చుని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా ఏర్పాట్లు చేయాలని సబ్ రిజిస్ట్రార్‌లకి ప్రజలకు మధ్యటేబుల్ తప్ప మరేమి అడ్డంగా ఉండకూడదని సంకల్పంతో ఈ ఏర్పాట్లు చేసారు..ఇప్పటి వరకు సబ్ రిజిస్ట్రార్ పోడియం ఎత్తుగా, అక్కడ చెక్కలతో కూడిన రెయిలింగ్ ఉండేది.. ఆ ఛాంబర్‌లోకి వెళ్లకుండా చిన్న తలుపు కూడా ఉండేది.. అందులో సబ్ రిజిస్ట్రార్ ఎత్తులో కూర్చునేవారు.. క్రయ, విక్రయాలకు వచ్చిన వారుఎవరైనా సరే..సబ్ రిజిస్ట్రార్ ముందు నిల్చొని ఉండాల్సిందే.. దీంతో వచ్చిన క్రయ, విక్రయదారుల్లో అసహనం చోటుచేసుకునేది..
దీనిని పసికట్టిన కూటమి ప్రభుత్వం ఈ విధానానికి మంగళం పాడింది.. సబ్ రిజిస్ట్రార్ కూడా సామాన్యులేననే భావన ప్రజల్లోకలిగేలా రెవెన్యూ శాఖ చేపట్టిన కసరత్తు మంచి ఫలితాలను ఇస్తుందనుటంలో సందేహం లేదు.. సబ్ రిజిస్ట్రార్ ప్రత్యేకఎత్తైన పోడియం, బల్ల చుట్టు ఉండే ఎర్రని వస్త్రం ఇక నుంచి ఉండవు..అధికారి కూడ సగటు వ్యక్తి మాదిరే ఉంటాడు..కుర్చీ, బల్లకు ప్రత్యేకమైన వేదిక ఇక ఉండదు..

**సామాన్యులకు గౌరవం దక్కేలా:**
ఇకపోతే ప్రభుత్వానికి ఆదాయ వనరులుగా ఉంటున్న భూముల రిజిస్ట్రేషన్‌లు చేయించుకునే వారికి గౌరవం దక్కేలా కూటమిప్రభుత్వం...

2లో

## 70 ఏళ్ళ కాంగ్రెస్ పాలనలో.. దేశానికి భద్రత లేదు

**- ఇండిపెండెన్స్ డే బుల్లెట్ ప్రూఫ్స్ మధ్య జరుపుకునే దుస్థితి**

**కర్నూలు విద్య, సెప్టెంబర్ 17, ప్రభాతవార్తః**
మన దేశం, మన భద్రతను సగౌరవంగా చెప్పుకునేలా నేటి భారత ప్రధాని మోడీ పాలన సాగిస్తున్నారు. భారతదేశంలో నాటి 70 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో భద్రత కొరవడేదని, సామాన్యుల నుంచి ప్రధాని వరకు లేని భద్రత దేశాన్ని కాంగ్రెస్ పార్టీ తయారుచేసిందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర తెలిపారు. మంగళవారం నగరంలో 46వ వార్డు ఆశోక్‌నగర్‌లోని ఆంజనేయ దేవాలయంలో పాలకొట్టాల విజయ్ భారత ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదిన సందర్భంగా ఆయురారోగ్యాలతో జీవించాలని ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్‌చేసి అభినందనలు తెలుపుకున్నారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగరూరు రాఘవేంద్ర మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ఇండిపెండెన్స్ డే కార్యక్రమాలన్ని ప్రధాన మంత్రులు బుల్లెట్ ప్రూఫ్‌ల మధ్య జరుపుకునే దుస్థితి అని పార్కులలో, చాట్ బండ దగ్గర, దేవాలయా వద్ద ఫైవ్ స్టార్ హోటల్స్‌లో బాంబులు పెట్టి ఎంతో మంది ప్రాణాలను బలి తీసుకున్న సంఘటనలు కాంగ్రెస్ పాలనలో అనేకం జరిగాయన్నారు. భారత్ పక్కనున్న శ్రీలంక, బంగ్లాదేశ్ దేశాలలో ఆమెరికా, చైనాలు ఘర్షణలు సృష్టించి ఆ దేశ ప్రధానులను స్వదేశాలు విడిచి వెళ్లైపోయేలా కుట్రలు చేశారని భారత దేశంలో ఘర్షణలు సృష్టించాలనే ఇండియా కూటమి నేతలు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. మన దేశం మనభద్రతను గౌరవంగా చెప్పుకునేలా మన భారత ప్రధాన పరిపాలన చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో వేల్పుల గోపాల్, బెస్తా ఈరన్న, చిన్న ఉమన్న, కందుకూరి సూర్యకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అంతర్గత బదీలీలు ఉండవా..!?

**: శ్రీశైలం విరాళాలు, క్యూలైన్ల ఉద్యోగులకు బదీలీలు ఉండవా...?**

**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్17, ప్రభాతవార్త**
శ్రీశైలం ఉద్యోగుల అంతర్గత బదీలీల్లో పారదర్శకత ఉందా...? అంటూ కొందరి ఉద్యోగుల్లో చర్చా నీయాంశంగా మారింది. విరాళాల కౌంటర్, క్యూలైన్లు, అన్నప్రసాద వితరణ వద్ద విధులు నిర్వరి ంచే కొందరి ఉద్యోగులకు అంతర్గత బదీలీలు వర్తించవా...? పరిపాలన సౌలభ్యంలో భాగంగా గత నెలల్లో విడతల వారిగా జరిగిన అంతర్గత బదీలీల్లో కొందరికి మాత్రమే నిర్వహించారన్నా ఆరోపణలు వెల్లువేత్తు తున్నాయి. పలుకుబడి ఉపయే గించిన వారికి మాత్రం వారికి కావలసిన ప్రాంతాలకు మార్పులు చేయడం జరిగిందని విమర్శలు వెల్లువేత్తుతు న్నాయి. అంతర్గత బదీలీల్లో మార్పులు జరిగినప్పటికి కొందరి ఉద్యోగులను రెండవ మారు కూడా బదీలీల్లో మార్పులు చేర్పులు చేసినట్లు ఆరోపణలు వినబడుచు న్నాయి. ఒకొక్క ఉద్యోగి పేరు రెండు సార్లు జరిగిన బదీలీల్లో కనబరచడంపై అదికారుల చిత్తశుద్ది ఏమేరకు ప్రదర్శించారన్న విష యంపై చర్చానీయాంశంగా మారింది. ఇది అంత ఒక ఎత్తు అయితే విరాళాల కౌంటర్, క్యూలైన్ల వద్ద పనిచేసే కొందరి ఉద్యోగులకు అంతర్గత బదీలీల్లో మారు ్పలేక పోవడంపై పలు అనుమానాలకు తావిస్తున్నాయి. దేవదాయ ధర్మ దాయ చట్టం నిబందనలు కొందరి ఉద్యోగులకే వర్తిస్తాయా...? అన్న సందేహాలు కూడా ఉద్యోగుల్లో ఉత్పన్నమవుతున్నాయి. అక్కడ



పనిచేసే ఉద్యోగుల మార్పుపై ఎవ్వైన పలుకుబడి ఉపయే గించారా..? మార్పుపై క్షేత్రపాల నాధికారి ఎందుకు మొగ్గ చూపలేదు..? గత ప్రభుత్వ హయాం లో అక్కడ ఉన్న ఉద్యోగులు ప్రభుత్వం మార్పుజరిగాకా కూడా అక్కడే ఉండి చక్రం తిప్పడంలో అంతర్యం ఏమిటని క్షేత్రంలో ప్రశ్నార్ధకంగా మారింది. ప్రభుత్వం మార్పుతోనే రాజాకీయ నాయకుల కనుసన్నల్లో తాము చెప్పిన వారికి చెప్పినట్లు విడతల వారిగా జరిగిన అంతర్గత బదీలీలు పాలనాధికారి చేసినట్లు ఆరోపణలు గుప్పుమంటు న్నాయి. ఈక్రమంలోనే కొందరి ఉద్యోగులకు మార్పు లేకపోవడం కొందరి ఉద్యోగుల్లో విమర్శలు ఊపందుకున్నాయి. పాలనంతా పారదర్శకత పాటించాలని అనే మాటలు అచరణలో కనిపించడం లేదన్న వాదనలు వెల్లువేత్తుతున్నాయి. పాలనపరమై అంశాల్లో తీసుకునే నిర్ణయాల్లో విమర్శలకు తావులేకుండా చేయగలిగితేనే బాగుంటుం దని ఉద్యోగులు కొరుతున్నారు.

## అక్రమ మద్యం స్వాధీనం:

**: ఇద్దరు వ్యక్తులు అరెస్ట్..**

**కోసిగి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** కోసిగి మండల పరిధిలోని అగసనూరు గ్రామం పరిధిలోని సాతనూరు పంప్‌హౌస్ దగ్గర అక్రమంగా తీసుకొస్తున్న కర్ణాటకమద్యంను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చంద్రమోహన్ తెలిపారు.. సీఐ మంజునాథ్ ఆదేశాల మేరకు మంగళవారం అక్రమంగా తరలిస్తున్న మద్యంపై అందిన సమాచారం గ్రామానికి చెందిన హనుమేష్, గోవిందు అనే ఇద్దరు వ్యక్తుల నుండి 16 బాక్సులు సుమారు 1536ఒరిజినల్ ఛాయిస్ టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకుని ఇరివురిని అరెష్ట చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు..



## విజయవాడ వరద బాధితులకు బియ్యం పంపిణీ చేసిన మంత్రులు బీసీ, ఫరూక్

**బనగానపల్లెరూరల్, సెప్టెంబర్17, ప్రభాతవార్త:**
విజయవాడ వరద బాధితులకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మరియు మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్‌లు బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ మేరకు విజయవాడలో ఇంచిపేట పరిధిలోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద వరద బాధితుల సహాయార్థం బ్యాంకింగ్ రంగంలో దేశంలోనే అత్యున్నత కోచింగ్ సెంటర్ అయిన నంద్యాల గురురాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పి.దస్తగిరిరెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించిన బియ్యాన్ని మంత్రుల చేతుల మీదుగా పంపిణీ చేపట్టారు. ఇందులో భాగంగా వరద బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి పది కేజీల బియ్యం చొప్పున మొత్తం 1000 కుటుంబాలకు బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులకు సహాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన పిలుపు మేరకు దాతలు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమన్నారు. అలాగే నంద్యాల జిల్లా కేంద్రంలోని గురురాఘవేంద్ర బ్యాంక్ కోచింగ్ సెంటర్ అధినేత దస్తగిరిరెడ్డి వారి కుమారులు మౌలాలిరెడ్డి, షేక్షావలిరెడ్డిలు తమ వంతుగా వరద బాధితులకు ఏదైనా సాయం చేయాలన్న ఉద్దేశ్యంతోనే నాణ్యమైన బియ్యాన్ని ఒక్కొక్క కుటుంబానికి 10 కేజీల చొప్పున మొత్తం 1000 కుటుంబాలకు అందజేయడం చాలా అభినందనీయమన్నారు. అంతేకాకుండా వారు సీఎం రిలీఫ్ ఫండ్ రూ.2.50లక్షలు ఇవ్వడమే కాకుండా ఈ ప్రాంతంలో అనేక చోట్ల మెడికల్ క్యాంప్‌లను కూడా ఏర్పాటు చేయడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. దీనికి గురురాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత దస్తగిరిరెడ్డి వారిక కుమారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని మంత్రి బీసీ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో వరద బాధితులను ఆదుకునేందుకు దాతలు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్తానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## పైపులైన్ల లీకులతో కలుషితమవుతున్న తాగునీరు.. పట్టించుకోని అధికారులు..!



**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 17, ప్రభాతవార్త**
జూపాడుబంగ్లా మండంలోని తంగడంచ గ్రామంలో పైపులైన్ల లీకులతో నీరు కలుషితమవుతుంది. గ్రామంలోని పెద్దమ్మ సమీపంలో వున్న ట్యాంకు పైపులైన్ క్లోరినేషన్ చేసేందుకు కోసం పైపులైన్ గుంతలు తీసి మర్మత్తులు చేయకుండానే అలాగే వదిలేయడంతో ట్యాంక్ నుండి నీటి విడుదల సమయంలో నీరు కలుషితమవుతంది. ఆ కలుషిత నీరే ప్రజలు తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. అదే విధంగా గ్రామానికి రక్షితమంచి నీటిని సరఫరా చేసే ప్రధాన పైపులైన్ జాతీయ రహదారి పనుల్లో ధ్వంసం కావడం జరిగింది. దీంతో నీరు కలుషితం మవుతున్నా ఇటు గ్రామ పంచాయితీ అధికారులు, అటు నేషనల్ హై కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. తాగునీరు కలుషితం కావడంతో ప్రజలు అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారు. కలుత నీటిని వినియోగించుకోవడంతో చర్మవ్యాధులు, దురద వంటి అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి లీకేజీలు ఉన్న చోట పైపులైన్ మర్మత్తులు పనులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.



## మంచి పనులు కొనసాగిస్తాం ; ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**మిడుతూరు, సెప్టెంబర్17, ప్రభాతవార్త;**
మంచి పనులు అయితే గత ప్రభుత్వం చేపట్టిన వాటిని కూడా కొనసాగిస్తామని నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండలంలోని కడుమూరు గ్రామంలో ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం కింద పూర్తి అయిన గృహాలను ప్రారంభిస్తూ, అదేవిధంగా గ్రామ స్వచ్ఛత హి సేవా కార్యక్రమానికి సంబంధించిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గృహాలు పూర్తి అయ్యి ఇంకా నిధులు రావాల్సి ఉన్నా తప్పకుండా ఆ నిధులు వస్తాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మంచి పనులను ఈ ప్రభుత్వం కొనసాగిస్తుం దన్నారు. ఎవరిపైన ఎలాంటి కక్ష్య సాధింపు చర్యలు ఉండవని



ప్రజలకు ఉపయోగపడే ప్రతి పనికి తెలుగుదేశం పార్టీ మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాల్లో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం ఒక విప్లవంగా ముందుకు వెళ్లాలని, పరిశుభ్రత పట్ల ప్రతిఒక్కరూ అప్రమత్తతో ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా రహదారిలోని పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలను గమనించిన ఎమ్మెల్యే వారి వద్దకు వెళ్లి పొలాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, వంగాల శివరామిరెడ్డి, సర్పంచ్ జీవరత్నం, సుధాకరరెడ్డి, ఇద్రేస్, గోవర్ధన్‌రెడ్డి, మక్బూల్, ఎంపీడీఓ జీఎంఎస్ రెడ్డి, ఈఓ ఆర్డీ ఫక్రుద్దీన్, పంచాయతీ కార్యదర్శి కళ్యాణ్‌సింగ్, హౌసింగ్ డీఈ విజయబాబు, ఏఈ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.




# రాచరికపు పోకడలకు స్వస్తి..!

(మొదటి పేజీ తరువాయి ) :

తీసుకున్న నిర్ణయాని సర్వత్ర హర్షణీయమైంది.. ముఖ్యంగ భూములు రిజిస్ట్రేషన్‌ల ద్వారా ప్రభుత్వానికి ఆదాయంసమకూరుతుండగా, సామాన్య ప్రజలకు సబ్‌రిస్ట్రార్ కార్యాలయంలో అత్యధికంగా గౌరవం దక్కాలన్నది ప్రభుత్వ భావనగా ఉంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ప్రజలతో స్నేహ పూర్వకంగా ఉండేలా ప్రభుత్వం కొని ్న చర్యలు తీసుకుంది.. సబ్ రిజిస్ట్రార్‌కార్యాలయాల్లో తగిన మర్యాదలు ఇవ్వాలని జీవో జారీ అయింది.. సబ్ రిజిస్ట్రార్ ముందు సరిపడ్డ కుర్చీలు అందుబాటులోఉంచడం ద్వారా రిజిస్ట్రేషన్‌కు వచ్చిన ప్రజలు కూర్చొని రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసేలా ఏర్పాట్లు చేయాలని కమీషనర్ ఆదేశించారు. తాజా ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ పూర్తి అయ్యే వరకు కొనుగోలు, అమ్మకందారులు నిలబడవలసిన అవసరం ఉందబోదు..లావాదేవీల సమయంలో సబ్ రిజిస్ట్రార్ సమక్షంలో కూర్చునే పని పూర్తి చేయించుకోవచ్చు.. రిజిస్టార్ కార్యాలయాల్లో జరుగుతున్న తతాంగం గురించి తెలుసుకున్న రెవెన్యూ, రిజిస్ట్రేన్‌ల శాఖ మంత్రి సత్యప్రసాద్, కమీషనర్ సిసోడియాలు క్షేత్రస్థాయి పర్యటనలు నేపథ్యంలో అక్కడి బ్రిటీష్ పోకడలను గుర్తించి మార్పులు తప్పనిసరని భావించి ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం..దీంతో మంగళవారం నుంచే ఫ్రెండ్లీ రిజిస్ట్రేషన్‌ను జరిగాయి..ఏది ఏమైనా బ్రిటీష కాలం నాటిరాచరికపు పోకడలకు రాష్ట్ర ప్రభుత్వం స్వస్తి చెప్పడం అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు..

# ఎన్నటికీ చెదరని జ్ఞాపకాలు...

- ఇరవై యేళ్ల తర్వాత తిరిగి కలుసుకున్న పూర్వ విద్యార్థులు
- సెయింట్ ఆంథోనీ ఆర్‌సీయం పాఠశాలలో పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక...



**ఆదోనిలీగల్, సెప్టెంబర్17, ప్రభాతవార్త;** చిన్ననాటి చిలిపి ఎన్నటికీ జ్ఞాపకంగా మిగులుతాయి. అప్పట్లో చిలిపి చేష్టలు తలుచుకుంటే నేడు నవ్వులుగా మిగిలాయి. అనూహ్యంగా తెలియని వయస్సులో విడిపోయి.... 20 యేళ్ల తర్వాత కలవడం మనసులో ఆనందం.. బాధ.. జీవితం ఎవరికీ శాశ్వతంకాదు కానీ జ్ఞాపకాలు చివరిశ్వాస వరకూ జ్ఞాపకమే.... రూపు మారిన అదే ఉత్సాహం పలకరింపు చదువుకున్న పాఠశాలను చూడగానే మనస్సులో నుంచి పాత జ్ఞాపకాలు తొలగించలేమంటూ అక్కడే సమావేశమయ్యారు పూర్వపు విద్యార్థులు. వివరాల్లోకి వెళితే..... ఆదోని పట్టణంలోని సెయింట్ ఆంథోనీ ఆర్‌సీయం పాఠశాలలో 20 సంవత్సరాల క్రితం 2004-2005 టెన్త్ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక మంగళవారం జరిగింది. ఉద్యోగాల రీత్యా వివిధ ప్రాంతాల్లో నివసిస్తున్నప్పటికీ మరలా పాత స్నేహితులను చూడాలన్న ఆకాంక్షతో తరలివచ్చారు. పాత జ్ఞాపకాలతో ముచ్చటించి ఆనందభాష్పాలతో పలకరించుకున్నారు. చదువుకున్న తరగతి గదులకు వెళ్లి ఆనాటి గుర్తులు నెమరేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మా దగ్గ( చదువుకున్న విద్యార్థినీ, విద్యార్థ్ధులు వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్నందుకు మాకు ఆనందంగా ఉందని తెలిపారు. చదువుకున్న పాఠశాలకు, పేద విద్యార్థులకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు.

# వైభవంగా మారెమ్మ తల్లి జాతర ఉత్సవాలు



క్రిష్ణగిరి, సెప్టెంబర్17, ప్రభాతవార్త

మండల పరిదిలోని పుట్లూరు గ్రామంలో వెలిసిన మారెమ్మతల్లి ఉత్సవాలు మంగళవారం రోజు అత్యంత వైభవంగా జరిగాయి. బోనాలతో అమ్మవారి ప్రసాదాన్ని నెత్తిపై ఉంచుకొని అ త్యంత భక్తిశ్రద్దలతో సారె, చీరలతో ప్రత్యేక పుష్పాలతో అమ్మవారికి పూజించారు. అమ్మవారికి చేసిన ప్రత్యేక అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ఉత ్సవాలకు భక్తులు అధిక స ంఖ్యలో పాల్గొన్నారు. వచ్చిన భక్తాదులందరికి అన్నప్రసాదాలను విక్రయించారు. ఈ ఉత్సవాల సందర్భంగా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు, భజన పోటీలు, బండలాగుడు పందెము పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు తిలకించ డానికి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సహాయం



**ఆలూరు రూరల్, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** ఆలూరు పట్టణానికి చెందిన సాయి సేవా సమితి మరియు బెలిగుండ ఆంజనేయస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో విజయవాడ వరద బాధితుల సహాయార్థం సేకరించిన విరాళాలను తహసీల్దార్‌కు మంగళవారం అందజేశారు. విజయవాడ వరద బాధితులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలన్న సంకల్పంతో బెలిగొండ ఆంజనేయస్వామి మరియు సాయిసేవా సమితి ఆధ్వర్యంలో సేకరించిన రూ. 39వేలు విరాళం మరియు ఆలయ కమిటీ ద్వారా రూ. 11,116లు మొత్తం రూ. 50,116 ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపించాలని ఆలూరు తహసీల్దార్‌కు చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ కష్టాలో ఉన ్న వారిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరి పై ఉందని సేవా సమితి వారు ముందుకు వచ్చి విరాళాలు సేకరించి ఆదుకోవడం శుభపరిణామన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో మరికొంత మంది ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, ఎర్రిస్వామి, గంగాధర్ గౌడ్, బాలు, వీరేష్, శేఖర్‌లు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

ఆదోనిలీగల్, సెప్టెంబర్17, ప్రభాతవార్త;

ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ మురళీమోహన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రలను ఏఎన్ఎం లక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన ఆల్బెండజోల్ మాత్రలను క్రమం తప్పకుండా విద్యార్థులు వేసుకోవాలన్నారు. బహిర్భూమికి వెళ్లినప్పుడు, భోజనం చేసే ముందు చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలన్నారు. అలాగే వ్యక్తిగత పరిశు భ్రత పాటించాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఎలాంటి రోగాలు దరిచేరవని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు భారతి, మారెమ్మ, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్‌లు జొనాథన్ విక్లీఫ్, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**బనగానపల్లె, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని గవర్నమెంట్ హైస్కూల్ నందు ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ, ఎంఈవో స్వరూపలు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్నికై సన్మానం పొందిన ఎన్.ప్రతాప్, ముకుందారెడ్డి, జె.విజయలను మంగళవారం దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయుడు రామకృష్ణ మాట్లాడుతూ విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ వారు పనిచేస్తున్న పాఠశాలలోని విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దడంలో తమ వంతు పాత్ర నిర్వహించారని తెలిపారు. అలాగే ఎంఈవో స్వరూప మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు విధి నిర్వ హణలో సక్రమంగా ఉంటూ మంచి పేరు తెచ్చుకోవాలని నూతన ప్రభుత్వం విద్యా విధానంలో చేస్తున్న కొత్త మార్పులకు అనుగుణంగా పనిచేయాలని తెలిపారు. కె.సత్యప్రకాష్, కె.ఎం.నాగరాజు, డి.దస్తగిరి, ఎస్.అబ్దుల్ షరీఫ్, వై.సుంకన్న, లక్ష్మిదేవి, ఏ.శ్రీదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించిన డీఎం

ఆదోనిలీగల్, సెప్టెంబర్17, ప్రభాతవార్త;

స్వచ్ఛతాహీ సేవా-2024 కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆదోని ఆర్టీసీ గ్యారేజీ ఆవరణలో డిపో మేనేజర్ మహమ్మద్‌రఫీ ఉద్యోగులతో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛత కోసం కట్టుబడి ఉంటామని, అందుకోసం సమయాన్ని కేటాయిస్తామన్నారు. సంవత్సరానికి 100 గంటలు అంటే వారానికి రెండు గంటలు చొప్పున పరిశుభ్రత కోసం స్వచ్ఛందంగా పాటు పడతామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయమని, ఇతరులతో వేయించమని, పరిశుభ్రత అన్నది దైవంతో సమానమని ప్రతిజ్ఞ చేయించినట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# 19న విద్యుత్ సరఫరాకు అంతరాయం

**బనగానపల్లె, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ, పరిసర గ్రామాల్లో ఈనెల 19వ తేదిన గురువారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డీఈఈ ఎన్.మద్దిలేటి తెలిపారు. ఈ సందర్భంగా డీఈఈ ఎన్.మద్దిలేటి తెలిపిన వివరాల మేరకు బనగానపల్లె పట్టణం, పలుకూరు, యనకండ్ల, కైప మరియు ఇల్లూరు కొత్తపేట గ్రామాల్లో సబ్‌స్టేషన్ల పరిధిలో గల రైతులకు మరియు విద్యుత్ వినియోగదారులకు ఈనెల 19వ తేదిన గురువారం 132/133 కెవి బనగానపల్లె సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 8గంటల నుండి 11గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం కలుగునన్నారు. కావునా విద్యుత్ వినియోగదారులు మరియు రైతులు సహకరించాలని ఆయన కోరారు. రైతులకు ఇవ్వవలసిన 9గంటల ఉచిత విద్యుత్ ఉదయం 11గంటల నుండి

# మండలంలోని ప్రారంభమైన స్వచ్ఛత హీ భారత్ కార్యక్రమం

**వెలుగోడు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** వెలుగోడు మండలంలో అన్ని గ్రామ పంచాయితీలలో స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమం మంగళవారం నాడు ప్రారంభమయింది. ఈసందర్భంగా ఎంపీడిఓ అమానుల్లా మాట్లాడుతూ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం గ్రామాలలో పారిశుద్ధ్యం పెరుగుపరచడం పారిశుద్ధ్య పనులు చేసే వారికి ఆరోగ్యసేవలు, వారికి మెడికల్ టెస్టులు చేయడం, వారికి ఆరోగ్యభీమా గురించి అవగాహన కల్పించి భీమా చేయించడం, గ్రామాల్లో చెత్త దిబ్బలను గుర్తించి వాటిని తొలగించి ఆ చుట్టుపక్కల్లో నివసిస్తున్న వారికి అవగాహన కల్పించి మల్లీ అక్కడ చెత్త వేయకుండా చేయడం షాపులు, హోటల్స్ ఉన్నవారికి చెత్తబుట్ట పెట్టుకోని వాడాలి. చెత్తను బయటను గానీ, రోడ్డుపై గానీ, కాల్వల్లో వేయకుండా నిరోధించడం ఇంటింటికి తిరిగి ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ వాడాన్ని తగ్గించాలి, లేదా నిర్మూలించాలనే సంకల్పం ప్రజల్లో తీసుకురావడానికి అనే పలు అంశాలతో మండలంలోని అన్ని గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమం 17 సెప్టెంబర్ నుంచి 1 అక్టోబర్ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో వెలుగోడు సర్పంచ్ వెల్పుల జయపాల్, ఇఓ, అయా గ్రామాల సర్పంచ్‌లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు



**కొత్తపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** గ్రామాల్లో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కొత్తపల్లి ఎస్ఐ కేశవ సూచించారు. ఆయన మంగళవారం మండల పరిధిలోని ముసలమడుగు, సిద్దేశ్వరం, బలపాలతిప్ప, జానాలగూడెం గ్రామాల్లో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు ఎంతో ప్రశాంతంగా ఉంటాయన్నారు. అలాంటి గ్రామాల్లో నాటుసారా తయారీ అమ్మకం, అసాంఘీక కార్యకలాపాలు, పేకాట, అక్రమ మద్యం, అమ్మడం వంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# ఈకేవైసీ తప్పనిసరి

**కొత్తపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** పంట నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె మహేష్, మంగళవారం తెలిపారు. మండలంలో 11 రైతు సేవా కేంద్రాల పరిధిలో గ్రామాలలో సుమారు 7115 మంది రైతులు ఉన్నారని తెలిపారు. అందరు రైతుల్లో ఖరీఫ్ పంటల వివరాలను అన్‌లైన్‌లో పంటల నమోదు చేసుకున్నారని వివరించారు. ఇందులో 4980 మంది రైతులు ఈకేవైసీ చేయించుకున్నారని చెప్పారు. మిగిలిన రైతులు ఈవారంలోపు ఈకేవైసీ చేయించుకుంటే పంటల నమోదు చేయించుకున్నట్లని తెలిపారు. ఈకేవైసీ చేయించుకోకపోతే పంట నమోదు నుంచి పేర్లు తొలగిపోతాయని వెల్లడించారు. పంటల నమోదు చేసుకున్న ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు.

# యల్.నగరంలో సీజనల్ వ్యాధులపై అవగాహన



వెల్దుర్తి, సెప్టెంబర్17, ప్రభాతవార్త

మండల పరిధిలోని గోవర్ధనగిరి పిహెచ్‌సికి సంబంధించి యల్.నగరం గ్రామంలో మంగళవారం వైద్యసిబ్బంది గ్రామ ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. గ్రామంలో జ్వరపీడిత, అనుమానిత కేసులపై 8 మందివి రక్తనమునాలను సేకరించి ల్యాబ్‌కు పంపారు. త్రాగేనీటిని కాచిచల్లార్చి వడబోసి త్రాగాలన్నారు. దోమలు వ్యాప్తిచెందకుండా ఇంటి పరిసరాల చుట్టూ మురికినీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ఇంట్లో ఎవరికైనా జ్వరం వస్తే తమకు తెలపాలని లేదా దగ్గరలోని ప్రభుత్వ ఆసుప త్రికి వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి పుష్పలత, ఏఎన్ఎం వెంకటేశ్వరమ్మ, ఆశాకార్యకర్తలు ఎస్. హుస్సేన్‌బీ, పి. హుస్సేన్‌బీ తదితరులు పాల్గొన్నారు.

**గోవర్ధనగిరి పిహెచ్‌సి పరిధిలో ఎన్‌డిడి కార్యక్రమం:**

గోవర్ధనగిరి పిహెచ్‌సి పరిధిలోని గోవర్ధనగిరి 1, 2, , బింగిదొడ్డి, మదార్‌పురం, శ్రీరంగాపురం, యల్. నగరం గ్రామాల్లో మంగళవారం ఎన్‌డిడి కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాల పరిధిలోని 19 అంగన్‌వాడీ పాఠశాలలు, 22 ఎంపిపిఎస్, యుపి, హైస్కూల్‌లో దాదాపు2259 మంది పిల్లలు ఉండగా 1930 మందికి అల్బెండజోల్ ట్యాబ్లెట్లు వేయడం జరిగిందని సూపర్‌వైజర్ నాగలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది నాగన్న, కార్తీక్, మేఘన, పుష్పలత, ఆదిలక్ష్మి, మణెమ్మ, ఏఎన్ఎంలు కె. వెంకటేశ్వరమ్మ, శారద, మహేశ్వరమ్మ, వీణ, వెంకటేశ్వరమ్మ, భారతి, అంగన్‌వాడిటీచర్లు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలక్షేత్ర పాలకుడికి ప్రదోషకాల అభిషేకం

శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్17, ప్రభాతవార్త



శ్రీగిరిక్షేత్రంలో లోక కలా ్యణం కోసం దేవస్థానం మంగళవారంనాడు సాయం కాలం శ్రీశైలక్షేత్ర పాలకుడైన శ్రీబయలు వీరభద్రస్వామివారికి విశేష పూజలను జరిపించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు అమావాస్యరోజులలో బయలు వీరభద్రస్వామివారికి ఈ విశేష అభిషేకం, అర్చనలను నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఆగమసం ప్రదాయాయంలో క్షేత్రపాలక పూజకు చాల విశేషస్థానం ఉంది. క్షేత్రపాలకుడు పూజలు చేయడం వలన ఆ క్షేత్రంలో ఉన్నటువంటి భక్తులు ఎటువంటి భయబాధలు లేకుండా సుఖసంతోషాలతో ఉంటారు. ఈ స్వామిపూజతో సకలగ్రహ అరిష్టదోశాలు, దుష్టగ్రహపీడలు తోలగిపోతాయి. అదేవిధంగా సంతానం, ఐశ్వర్యం మొదలైన అనేక శుభపలితాలు చేకూరుతాయి. ఈ పూజాదికాలలో పంచామృ తాలతోనూ, బిల్వోదకం, గందోధకం, పుష్పోదకం, శుద్దజలాలతో స్వామివారికి అభిషేకం నిర్వహించడం జరిగింది.

# అనుమానస్పద స్థితిలో వ్యక్తి మృతి

-మూడురోజుల అనంతరం వాగులో లభ్యమైన మృతదేహం

పాములపాడు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎర్రగూడూరు గ్రామానికి చెందిన సిద్దయ్య (32) అనే వ్యక్తి అనుమానస్పంద స్థితిలో మృతిచెందారు. మంగళవారం మండలంలోని వానాల గ్రామ సమీపంలోని కెసికెనాల్‌కు అనుసంధానమైన కొర్రపోలూరు వాగులో మృతదేహం లభ్యమయింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 14న మృతుడు సిద్దయ్య తన స్నేహితులతో కలిసి ఇంటి నుండి వెళ్లారని తెలిపారు. అప్పటి నుంచి తిరిగి రాకపోవడంతో బంధువులకు సమాచారం అందించారు. అచూకి తెలియకపోవడంతో ఈనెల 16న పాములపాడు పోలీస్‌స్టేషన్ అదృశ్యం కేసు నమోదు చేశారు. కాగ కెసి కాల్వ వెంట గాలింపు చేపట్టగా వానాల గ్రామ సమీపంలోని కొర్రపోలూరు వాగు వద్ద సిద్దయ్య మృతదేహం లభ్యమయింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ సురేష్‌బాబు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. శవ పరీక్షనిమిత్తతం మృతదేహాన్ని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య శివమ్మతో ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్‌బాబు వెల్లడించారు.

# వ్యవసాయపద్ధతులు పాటించి అధిగ దిగుబడి సాధించాలి

-ఏడిఏ మోహన్‌విజయ్‌కుమార్ -శ్రీరంగాపురం గ్రామంలో కొర్రపంట సాగుపై పొలంబడి..



**వెల్దుర్తి, సెప్టెంబర్17, ప్రభాతవార్త :** మంచి వ్యవసాయపద్ధతులు పాటించి అధిక దిగుబడి సాధించాలని పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్‌కుమార్ రైతులకు సూచించారు. మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో మంగళవారం మండల వ్యవసాయాధికారి(ఏఓ) అక్బర్‌బాష అధ్యక్షతన కొర్రపంట సాగుపై రైతుల పొలాల్లో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో ఏడిఏ పాల్గొన్నారు. గ్రామంలో సాగుచేసిన కొర్రపంట దిగుబడిని నాణ్యతా ప్రమాణాల నిమిత్తం భూమేశ్వర రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ సౌజన్యంతో పురుగుల మందు అవశేషాలు కనుక్కొని రైతులకు మంచి ధరను కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఏడిఏ మోహన్ విజయ్‌కుమార్, మండల వ్యవసాయాధికారి(ఏఓ) అక్బర్‌బాష, భూమేశ్వర రైతు ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ సిఇఓ శివశంకర్, రైతుసేవాకేంద్రం సిబ్బంది మధు, లింగన్న, స్వరూప, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తిలో స్వచ్ఛతయే సేవ కార్యక్రమం



వెల్దుర్తి, సెప్టెంబర్17, ప్రభాతవార్త

వెల్దుర్తి పట్టణంలోని మేజర్‌గ్రామపంచాయతీ కార్యాలయం ఇఓ నాగేశ్వరారవు ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది, ఆరోగ్యశాఖ వైద్యసిబ్బంది, గ్రామప్రజలతో కలిసి స్వచ్ఛ గ్రామాలే లక్ష్యంగా స ్వచ్ఛతయే సేవ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత నినాదంతో నిర్వహించే ఈ కార్యక్రమం గురించి అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ర్యాలీ చేశారు. మహాత్మాగాంధీ జయంతి వేడుకల సందర్భంగా ఈనెల 17 నుంచి అక్టోబర్2 వరకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, జూనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, బిల్‌కలెక్టర్ హుస్సేన్‌బాష, కార్యాలయ సిబ్బంది, ఆరోగ్యశాఖ సిబ్బంది, మహిళపోలీసులు, ఆశాకార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పిఎం ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

**వెలుగోడు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** పిఎం ఘర్ యోజన పథకం కింద వెలుగోడు పట్టణంలోని టైలర్ శ్రీరాములుకు గృహనిర్మాణం కల్పించిన కేం ద్రప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ ఇంటి ఓపెనింగ్ చేశారు. ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా మంగళవారం కార్య క్రమాన్ని చేపట్టిన వెలుగోడు మండల ఎంపీడిఓ అమానుల్లా, హౌసింగ్ ఎఈ శ్రీనివాసులు, అధికారులు, టిడిపి టౌన్ ప్రసిడెంట్ ఖలీల్ ఖాన్, హిదాయత్ అలీఖాన్, డా. జాకీర్ ఉశేన్, మస్జీద్ ఖాన్, రమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# నందీశ్వర స్వామివారికి విశేష పూజలు

శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్17, ప్రభాతవార్త



లోక కల్యాణం కొసం దేవస్థానం మంగళవారంనాడు ఆలయ ప్రాంగణంలోని నందీశ్వరస్వామికి(శనగల బసవన్న స్వామివారికి)విశేషార్చనలను నిర్వహించడం జరిగింది. ప్రతి మంగళవారం మరియు త్రయేదశి రోజున దేవస్థానసేవగా (సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ప్రదోశకాలంలో అనగా సాయంసంధ్యాసమయంలో ఈ విశేషపూజలు నిర్వహించడం జరిగింది. ఈ విశేషార్చనలో ముందుగా లోకక్షేమాన్ని కాంక్షిస్తూ దేశం శాంతిసౌబాగ్యాలతో విలసిల్లాలని ప్రకృతి వైపరిత్యాలు సంభవించకుండా సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడి సమృద్ధిగా ఉండాలని అన్ని సామాజికవర్గాల ప్రజలు సుఖశాంతులతో ఉండాలంటూ అర్చకస్వాములు, వేదపండింతులు సంకల్పాన్ని చెప్పడం జరిగింది. అనంతరం కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతి పూజను జరిపించబడింది. ఆ తరువాత నందీశ్వరస్వామికి శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ మరియు మల్లికగుండంలోని శుద్ధజలంతో అభిషేకం నిర్వహించారు. తరువాత నందీశ్వరస్వామికి అన్నాభిషేకం నిర్వహించడం జరిగింది. తరువాత నానబెట్టిన శనగలను నందీశ్వరస్వామికి సమర్పించడం జరిగింది. చివరగా స్వామికి నివేదన సమర్పించబడింది.

# "ఎం బి బి ఎస్" అడ్మిషన్లు ప్రారంభం



**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** కర్నూలు మెడికల్ కళాశాల యందు స్టేట్ కోటా కింద మొదటి సంవత ్సరం ఎంబిబిఎస్ సీట్లకు మొదటి రెండు రోజుల్లో 79 మంది అడ్మిషన్ పొందినట్లు అడిషనల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కర్నూలు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా. కె చిట్టి నరసమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫస్ట్ ఫేస్ అడ్మిషన్లు 19న మధ్యాహ్నం 3 గంటల వరకు జరుగుతాయని తెలిపారు.

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



**కొత్తపల్లి, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని కొత్తపల్లి ఎస్ఐ కేశవ అన్నారు. ఆయన మంగళవారం మండలంలోని దుద్యాల సమీపంలో వాహనాలు తనిఖీ నిర్వహించారు. రోడ్డు భద్రత నియమాలు పాటించని 18 మంది వాహనదారులకు రూ. 4,830లు జరిమాన విధించినట్లు ఆయన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఈచలానాలను వెంటనే చెల్లించాలని రోడ్డు భద్రత నియమాలు పాటించాలని వాహనదారులకు ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 23లోగా రైతులు ఈకేవైసీ చేయించుకోవాలి

నంద్యాల టెక్కె, 17 సెప్టెంబరు, ప్రభాతవార్త: ప్రతి రైతు తప్పనిసరిగా ఈనెల 23వతేది లోగా ఈకేవైసీ చేయించుకోవాలని నంద్యాల మండల వ్యవసాయాధికారి ఇ.ప్రసాదరావు తెలిపారు. మంగళవారం నంద్యాల మండల పరిధిలోని ఊడుమాల్పురం, భీమవరం గ్రామాల్లో ఈకేవైసీ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఏఓ ప్రసాదరావు ప్రతి రైతు తాము వేసిన పంటలను ఈ-పంటలో 100శాతం నమోదు చేయించాలని, అలాగే ఈకేవైసీని తప్పనిసరిగా చేయించాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. ఈ-పంటలో రైతులు పంటలను నమోదు చేయించడం ద్వారా పంట నష్ట పరిహారం, భీమా, మద్దతు ధరపై పంటల కొనుగోలుతోపాటు ఇతర పథకాలకు అర్హులవుతారని ఏఓ తెలిపారు.

# మైపర్‌లో ఘనంగా జార్జ్ వర్థంతి వేడుకలు



**కర్నూలు విద్య, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు జార్జ్ విద్యాసంస్థల స్థాపకులు ఆదిమూలపు శామ్యూల్ జార్జ్ 18వ వర్థంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రతి ఒక్కరు జార్జ్ విద్యాభివృద్ధికి ఏవిధంగా కృషిచేసింది కొనియాడారు. జార్జ్ ఆధ్వర్యంలో కర్నూలు మరియు మార్కాపురంలో వివిధ విద్యాసంస్థలు నెలకొల్పి ఎంతో మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తు నివ్వడం జరిగింది. వీరి యొక్క వివిధ కళాశాలల్లో విద్యార్థులు నైపుణ్యతను సంతరించుకొని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఉపాధిని కలిగి ఉన్నారు. జార్జ్ ఆధ్వర్యంలో కర్నూలులో బిఇడి కళాశాల, టిటిసి, ఎస్ఆర్‌సి స్కూల్, మైఫర్ ఫార్మసీ కళాశాల ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయి. అలాగే మార్కాపురంలో ఇంజనీరింగ్ కళాశాల మరియు బిఫార్మసీ కళాశాలలు నెలకొల్పి రెండు ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ఎంతగానో కృషిచేశారు. ఈకార్యక్రమంలో కళాశాలల డైరెక్టరు జార్జెస్ జార్జ్ చిన్న కుమారుడైన డా.ఆదిమూలపు సతీష్, అకాడమిక్ డైరెక్టరు డా.స్టెల్లా సతీష్ కళాశాల ప్రిన్సిపాల్ డా.జయ రవికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొని జార్జ్‌గారిని స్మరించుకోవడం జరిగింది. జార్జ్ యొక్కరు జార్జ్ అడుగుజాడల్లో నడిచి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని తెలియజేశారు.

## దళిత మహిళ పై దాడిచేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలి

– ఎమ్మార్పీఎస్ తాలుకా అధ్యక్షులు శ్యామ్ రామాంజనేయులు మాదిగ



**ఆలూరు రూరల్, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** పెద్దకడుబూరు మండలంలోని కల్లుకుంట గ్రామంలో దళిత మహిళ దాడిచేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని ఎమ్మార్పీఎస్ తాలుకా అధ్యక్షులు శ్యామ్ రామాంజనేయులు మాదిగ మంగళవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి చెందిన కొందరు బీసీ కులస్తులు ఊరి నడిబొడ్డున బాధిత దళిత మహిళ గోవిందమ్మను స్తంభానికి తాళ్లతో కళ్లుచేతులు కట్టేసి విచక్షణరహితంగా దాడి చేశారన్నారు. దాదాపు 300 మంది బీసీ కులస్తులు కలిసి ఆమెను కులం పేరుతో దూషించి దారుణంగా దాడి చేశారని ఆయన ఆరోపించారు. ఈ ఘటన పై పెద్దకడుబూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసి పది మందిని మాత్రమే రిమాండ్‌కు పంపారన్నారు. అయితే నిందితులు చాలా మంది ఉన్నారని వారందరూ బయటనే ఉన్నారని వారిని కూడా వెంటనే అరెస్ట్ చేసి సెక్షన్ 354 కింద ఎఫ్ఐఆర్ నమోదుచేసి శిక్షించాలని రామాంజేయులు డిమాండ్ చేశారు.

## పరిశుభ్ర ఆంధ్ర ప్రదేశ్ సాధించడానికి ప్రతిఒక్కరూ కట్టుబడి ఉండాలి

– ఎంపీడీఓ శ్రీనివాసరావు



**గడివేముల, సెప్టెంబర్17, ప్రభాతవార్త;** స్వచ్ఛతా హి సేవా–2024 కార్యక్రమంలో భాగంగా మంగళారంనాడు గడివేములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి అధికారులు, పాంతాల ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు, విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ పరిశుభ్రత ఆంధ్రప్రదేశ్ సాధించడానికి ప్రతిఒక్కరూ కట్టుబడి ఉండాని పిలుపునిచ్చారు. పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ సాధించడానికి ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి సంవత్సరం ప్రతిఒక్కరూ 100 గంటలు శ్రమదానం చేయాలని, వారానికి రెండు గంటలు తప్పక శ్రమదానం చేయాలన్నారు. తాము పరిశుభ్రంగా ఉంటూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తమ చుట్టూ ఉన్న పరిసరాలు అపరిశుభ్రంగాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రవణమ్మ, పంచాయతీ కార్యదర్శి తారకేశ్వరి, మండలస్థాయి అధికారులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మట్కాబీటర్ అరెస్ట్

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె ఇద్దరు మట్కా బీటర్లను అరెస్ట్ చేసినట్లు సీఐ రమేష్ బాబు మంగళవారం తెలిపారు. గ్రామంలో మట్కా రాస్తున్నా వెంకటరాముడు మరియు పెద్దిరాజులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి మట్కా చీటీలు, రూ.6710 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్ బాబు తెలిపారు.

**15 మద్యం బాటిళ్ల స్వాధీనం :** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో మంగళవారం గ్రామానికి చెందిన మేడా గంగయ్య అనే వ్యక్తి అక్రమ మద్యం అమ్ముతున్నాడన్న సమాచారం మేరకు దాడిచేసి అతని వద్ద నుండి 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు సీఐ రమేష్‌బాబు తెలిపారు.

## గడివేములలో స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు ప్రారంభం



**గడివేముల, సెప్టెంబర్17, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలో మంగళవారంనాడు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలను ఎంపీడీఓ అల్లమరాజు శ్రీనివాసరావు, టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, గ్రామ సర్పంచ్ రవణమ్మ, పంచాయతీ కార్యదర్శులు రంగడు, తారకేశ్వరిల ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో చెత్తాచెదారం నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి చెత్తాచెదారం లేకుండా గ్రీన్ అంబాసిడర్లతో చెత్తను శుభ్రపరిచారు. సందర్భంగా అధికారులు మాట్లాడుతూ మండలవ్యాప్తంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు స్వచ్ఛతాహి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అక్టోబర్ 2వ తేదీన స్వచ్ఛభారత్ దివాస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు షఫీ, నాగన్న, గ్రీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత ఉంచుకుందాం

దేవనకొండ సెప్టెంబరు 17 ప్రభాతవార్త

తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని ఎంపీడీవో గౌరీదేవి, ఈవోపీఆర్డీ సూర్యనారాయణ అన్నారు. స్వచ్ఛత హై సేవా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు కరివేముల గ్రామంలో విద్యార్థులతో వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు చేపడుతుందని అందులో భాగంగానే స్వచ్ఛతను పాటించాలా స్వచ్ఛ భారత కార్యక్రమం కూడా నిర్వహిస్తోంది అని తెలిపారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విమల, టీడీపీ నాయకులు గిడ్డయ్యగౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన స్వచ్ఛ సేవా కార్యక్రమాల



**కోవెలకుంట్ల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అదేశాల మేరకు పట్టణంలో స్వచ్ఛ సేవా కార్యక్రమాలు ఘనంగా ప్రారంబించారు. ఈసందర్భముగా పట్టణంలోని అన్ని మురికి కాలువలు వీదులు శుబ్రము చేసే కార్యక్రమానికి శ్రీకారము చుట్టారు. అందులో బాగంగయంపిడి సయ్యద్‌వున్నీసా సారథ్యంలో ర్యాలీ కార్యక్రము చేపట్టారు. అనంతరము గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మానహారము చేపట్టారు. అటు తర్వాత గ్రామ వార్డు మెంబరు కాల్వ శ్రీవాని స్వచ ్ఛకార్మికులకు చెక్కును అందించారు. ఈకార యక్రమంలో సర్పంచు మెట్ల సరళ, ఉపసర్పంచు సూర్యనారాయణరెడ్డి ఈఓ గోపినాద్, ఈఓఅర్డి కాదికారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల బారి నుంచి రక్షించుకోవాలి

– అడిషనల్ డిఎంహెచ్ఓ

**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 17, ప్రభాతవార్త**

నులిపురుగుల బారిన పడిన పిల్లలు శారీకంగా, మానసికంగా బలహీన పడతారని అడిషనల్ డిఎంహెచ్ఓ శారదాబాయి అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణకు అల్బేండజోల్ మాత్రలు మంగళవారం పంఫిణీ చేశారు. స్థానిక కస్తూరిభా పాఠశాలలో అల్బెండజోల్ మాత్రలు పంఫిణీ కార్యక్రమాన్ని ఆమె పరిశీలించి, బాలికలకు మాత్రలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో నులిపురుగుల నివారణ కోసం తప్పనిసరిగా అల్బెండ్‌జోల్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలల పిల్లలందరికి మాత్రలు ఇవ్వాలిని, పిల్లల చేతికి మాత్రలు ఇవ్వకుండా ఉపాధ్యాయులు పిల్లలచే నమిలి చప్పరించి మింగేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాజు, ఎంపిడిఓ నూర్జహాన్, వైద్యాధికారి గంగాధర్, ఈఓపిఆర్‌డి చక్రవర్తి, హెల్త్‌సూపర్‌వైజర్ రాముడు, ఎస్ఓ యశోధ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతో ఆరోగ్యం..

:–పిల్లలకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ..



**కోసిగి, సెప్టెంబరు 17, ప్రభాతవార్త :** నెలల వయసు వారి నుంచి వృద్ధుల వరకు నులిపురుగులు ఇబ్బందులు పెడుతుంటాయి.. పొట్లఒకి సులువుగా చేరి హాని కల్గించేఈ నులి పురుగులతో పలు ఇబ్బందులు ఎదురవుతాయి.. దీంతో రాష్ట్ర ప్రభుత్వం వైద్య, ఆరోగ్యశాఖ నేతృత్వంలో మంగళవారంనులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా అల్బెండజోన్ మాత్రలను పిల్లలకు అందించారు.. ఏటా రెండుసార్లునులి పురుగుల కోసం రెండు మాత్రలు ఇస్తుంటారు.. రెండేళ్ల వయసు నుంచి 19 ఏళ్లలోపు వారందరికీ అంగన్‌వాడీలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన ్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లోని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణిచేసారు.. ఈ సందర్భంగా కోసిగి ప్రాథమిక వైద్యశాల అధికారులు మాట్లాడుతూ కలుషిత ఆహారంతో కంటికి కనిపించనంత పరిమాణంలో ఉండే నులిపురుగులు మనం తీసుకునే ఆహారంద్వారానే పొట్టలోకి చేరుతాయన్నారు.. తీపి పదార్థాలు, జింక్ ఫుడ్ తీసుకునే వారిలోనూ, కలుషిత నీరు తీసుకోవడం, జీర్ణక్రియ సక్రమంగా లేకపోవడంతో నులిపురుగులువచ్చే అవకాశాం ఉందన్నారు..ఇక కోసిగి మండలంలో సుమారు 22,878 మంది ఉన్నారని, వీరిలో 22,192 మంది విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయడం జరిగిందన్నారు..పిహెచ్‌సి సిబ్బంది, అంగన్‌వాడీలు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు..

## పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి



**పాములపాడు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** పరిసరాల పరిశుభ్రత తప్పనిసరి అని ఎంపీడిఓ గోపికృష్ణ, తహశీలా ్దర్ సుభ ద్ర అన్నారు. మంగళవారం స్వచ ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పాములపాడు హైస్కూల్ అవరణలో విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రహదారికి ఇరువైపుల చెత్తను ఉంచరాదని అంతేకాకుండా పల్లెలను పరిశుభ్రంగా ఉంచేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు, అంగన్‌వాడీ సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ నాయక్, అంగన్‌వాడీ వర్కర్లు, పంచాయితీ కార్యదర్శులు, టిడిపి మహిళా నాయకురాలు భూమా రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్ల మండలంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం




**కొలిమిగుండ్ల, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల గ్రామంలోని వివిధ గ్రామాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. స్థానిక మోడల్ స్కూల్ నందు ఎంపిడివో ప్రసాదరెడ్డి, తహసీల్దార్ బాలఈశ్వర్‌రెడ్డి, మండల విద్యాధికారి అబ్దుల్ కలాంలు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. ప్రభుత్వం పిలుపు మేరకు ప్రతిఒక్కరు స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొని పరిశుభ్రతను పాటించాలని ఈ సందర్భంగా అధికారులు పిలుపునిచ్చారు.

## విద్యార్థినిలకు మెను ప్రకారం భోజనం తయారుచేయండి



**పాములపాడు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** ఎస్టీ బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు మెను ప్రకారం భోజనం తయారు చేయాలని ఎమె ్మల్యే జయసూర్య హాస్టల్‌వార్డన్ అనితకు అదేశించారు. మంగళవారం పాములపాడులోని ఎస్టీ బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే జయసూర్య అకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో బియ్యం, వంట తయారికి ఉపయోగించే సామాగ్రి, వంట గదిని పరిశీలించారు. వసతి గృహంలో మరుగుదొడ్లు, స్నానపు గదులకు మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. అనంతరం రిజిష్ట్రర్‌ను తనిఖీ చేశారు. వసతి గృహానికి మౌలిక వసతులు కల్పించేందుకు కృషిచేసా ్తనని హామి ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధి ఉన్నారు.


## కొలిమిగుండ్లలో మూతపడిన మినరల్ వాటర్ ప్లాంట్



**కొలిమిగుండ్ల, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని దస్తగిరిస్వామి దగ్గర ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్ రాజకీయ మరియు అధికారుల ఒత్తిళ్ల మేరకు మూతపడడం చేత గ్రామంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటర్ ప్లాంట్ నిర్వాహకుడు రామచంద్రుడును వివరణ అడగ్గా రాజకీయ ఒత్తిళ్ల మరియు అధికారులు ఒత్తిళ్ల చేత వాటర్ ప్లాంట్‌ను మూసివేసినట్లు నిర్వాహకుడు తెలిపారు. గ్రామ ప్రజలకు ఎంతో కాలంగా తాగునీటి అవసరాలను తీరుస్తున్నా ప్లాంట్‌ను అధికారులు వెంటనే చర్యలు తీసుకుని తెరిపించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## వరద బాదితుల కోసం సాయిబాబా దేవాలయ ప్రతినిదుల సైతం

**నంద్యాల, సెప్టెంబరు 17, ప్రభాతవార్తప్రతినిధి**



రాష్ట్రంలో ఏర్పడిన విపత్తుకు దాతలు స్వచ్ఛందముగా విరాళాలు అందిస్తు తమ దాతృత్వము చాటుకుంటున్నారు. నంద్యాల సాయిబాబా దేవాలయ ప్రతినిదులు మేము సైతము వరద బాదితుల కోసం అంటు రూ 350000లక్ష చెక్కును మంత్రిఫరూక్ అందించారు. వివరాలోకివెళ్లితే నంద్యాల పట్టణంలోని సంగీత్ హాలు పక్కన ఉన్న సాయిబాబా దేవస్థానము ప్రతినిదుల అద్వర్యంలో 350000 చెక్కును వి.యవాడ వరద బాదితుల సహార్థము మంత్రి ఫరూక్ అందచేశారు. ఈసందర్బముగా వారు మాట్లాడుతూ ఎపిలో వరదలు రావడము చాలా మంది బాదాకరమైన విషమని చాల ఖమందతి ప్రజలు నిరుపేదలగా మిగిలాలరని వారి కోసం మా వంతు సహార్థాము ఈ అమౌ ంటును అంద చేస్తున్నామన్నారు. అనంతరము మంత్రి ఫరూక్ వారిని అబినందించారు. ఇలా అందరు ముందుకు వచ్చి వరదబాదితులను అదుకోవాలని కోరారు.

## చెత్తబుట్లను పంపిణీ చేసిన కాతా రమేష్‌రెడ్డి



**మిడుతూరు, సెప్టెంబర్17, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులో గ్రామ స్వచ్ఛత హి కార్యక్రమంలో భాగంగా మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి చెత్తబుట్టలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు అందజేశారు. తడి, పొడి చెత్తలో విడివిడిగా చెత్తబుట్టలో వేసేందుకు ప్రతి ఇంటికి రెండు చెత్త బుట్టలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రజలు వీటిని సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని రమేష్‌రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయ లక్ష్మమ్మ, పంచాయతీ కార్యదర్శి సుధీర్, వంగాల శివరామిరెడ్డి, సర్వోత్తమరెడ్డి, రమణారెడ్డి, లక్ష్మినారాయణ, బక్కన్న, చాంద్‌బాషా, ఏఎన్ఎం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## హిందీ భాష చాలా సరళమైనది



**నందికొట్కూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** హిందీబాష చాల సరమైనదని హిందీ నేర్చుకుంటే దేశంలో ఎక్కడైన రాణించి జీవితంలో స్థిరపడవచ్చునని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత తెలిపారు. మంగళవారం కళాశాలలో హిందీ విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ అధ్యతన హిందీ బాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి ఒక భారతీయుడు హిందీ భాషను విధిగా నేర్చుకోవాలని, హిందీ భాష నేర్చుకున్నవారు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలతో పాలు కేంద్ర ప్రభుత్వ విభాగాలైన పోష్టల్, రైల్వే, బ్యాకింగ్, ఎల్ఐసి వంటి రంగాలలో ఉపాధి పొందే అవకాశాలు ఉంటాయని ఆమె తెలిపారు. అనంతరం హిందీ వ్యాసరచన పోటీలో విజేతలుగా నిలిచి విద్యార్థులకు ప్రమాణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.అన్వర్ హుశ్శేన్, హిందీ భాష అధ్యాపకులు ఖాజాహుశ్శేన్, సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వరద భాధితులకు ఆర్.ఎం.పి. వైద్యుల విరాళం



**నందికొట్కూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** ఇటీవలే భారీ వర్షాలకు సర్వస్వం కోల్పయిన విజయవాడ వరద భాధితులకు నందికొట్కూరు తాలుకా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్.ఎం.పి.వైద్యులు తమ వంతుగా రూ.65,800 లు విరాళంగా చెక్కును మంగళవారం అల్లూరులో నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు అందజేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వరద భాధితులకు సహాయం చేస్తున్న వైద్యులను ఆయన అభినంధించారు.

## పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**పాములపాడు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలో దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాస్త్రవేత్తలు వెంకటరమణమ్మ, జయలక్ష్మీలు పరిశీలించారు. మంగళవారం మండల పరిధిలోని చెలిమిల్ల, పాములపాడు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతులకు చీడపీడలు, పోషకలోపాలు ఉన్నట్లయితే సలహాలు, సూచనలు అందించారు. గత నెల, ఈనెలలోకురిసిన అధిక వర్షాలకు మండలంలో మొక ్కజొన్న, వరి, మినుము, సోయచిక్కుడు పంటల్లో 7 నుంచి 10 రోజుల పాటు పొలాల్లో నీరు ఉండడం వల్ల పంట నష్టం సంభవించిందని జిల్లా కలెక్టరు తెలియజేశారు. ఈమేరకు పంట నష్ట జాబితా తయారుచేసి నివేదిక అందించాలని జిల్లా కలెక్టరు వ్యవసాయ అధికారులకు అదేశించడంతో క్షేత్రస్థాయిలో శాస్త్రవేత్తలు పంటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎఈఓ మద్దిలేటి, వ్యవసాయ సిబ్బంది గాయత్రి, మున్సి ర్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సర్వజన వైద్యశాల జిఎన్ఎం 2024-25 అడ్మిషన్ నోటిఫికేషన్

**కర్నూలు హాస్పిటల్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల జి ఎన్ ఎం అడ్మిషన్ నోటిఫికేషన్ 2024–25 విద్యాసంవత ్సరానికి జనరల్ నర్సి ంగ్ మిడ్‌వైఫరీ కోర్సులో (6నెలల ఇంటర్న్‌షిప్ వ్యవధితో సహా 3 సంవత ్సరాల కోర్సు) ప్రవైశానికి అర్హులైన అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ ధరఖాస్తులు ఆహ్వానించబడ్డాయని ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.సి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లింపు 13–09–2024 నుండి 23–09–2024 వరకు. డౌన్‌లోడ్ చేసిన ధరఖాస్తుల సమర్పణకు చివరి తేది 25–09–2024 వరకు ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

## కోరుమానుపల్లెలో గంగమ్మకు పూజలు

**కొలిమిగుండ్ల, సెప్టెంబర్17, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోరుమానుపల్లె గ్రామంలో మంగళవారం గ్రామంలోని ప్రజలందరూ కలిసి గంగమ్మకు ఘనంగా పూజలు నిర్వహించారు. వివరాల్లోకి వెళితే ఉత్తర కార్తీలో వర్షాలు పడకపోతే గ్రామంలోని రైతులు గ్రామ దేవత గంగమ్మకు పూజలు నిర్వహిస్తే వర్షాలు పడతాయని ఒక నమ్మకమన్నారు. అందులో భాగంగా గంగమ్మకు పూజలు నిర్వహించినట్లు గ్రామ ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.సి.రెడ్డి నరసింహారెడ్డి, వెంకటరంగారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, చంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఓబయ్య, కొండయ్య, చిన్నమాబు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి పోటీలకు శ్రీనవనంది స్కూల్ విద్యార్థి



**నందికొట్కూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** ఈ నెల 12, 13, తేదీలలో మహారాష్ట్ర లలోని నాందెడ్‌లో జరిగిన సబ్ జూనియర్ జాతీయస్థాయి జంప్–రోప్ విభాగంలో శ్రీనవనంది హైస్కూల్ విద్యార్థి ఎం.సాయి నిక్షిత్ అత్యంత ప్రతిభ కనపరిచి రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించి అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యాడని పాఠశాల చైర్మన్ బి.శ్రీధర్ తెలిపారు. త్వరలో అంతర్జాతీయ స్థాయి థాయ్‌లాండ్‌లో జరగబోయే పోటీలలో పాల్గొంటాడని ఆయన తెలిపారు. క్రీడా రంగంలో రాణిస్తున్న సాయి నిక్షత్‌ను ఉపాధ్యాయ బృందం, వ్యాయామోపాధ్యాయులు అభినంధించారు.

## పాముకాటుకు గురైన బాలుడు



**నందికొట్కూరు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో సమీర్ అనే బాలుడు పాము కాటుకు గురయ్యాడు. మంగళవారం ఇంట్లో ఆడుకుంటున్న సమీర్ వాకిలో సందులో తోక కనపడడంతో పాము అని తెలియక ఎలుక అని పట్టుకొని లాగడంతో చేతిపై పాము కాటు వేసింది. ఈ విషయం తల్లిదండ్రులకు తెలియడంతో వెంటనే చికిత్స నిమిత్తం కర్నూలు వైద్యశాలకు తరలించారు.

## గ్రామాల్లో ప్రారంభమైన స్వచ్ఛత హీ సేవ



**నంద్యాల టెక్కె, 17 సెప్టెంబరు, ప్రభాతవార్త:** నంద్యాల మండల పరిధిలోని గ్రామాల్లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం మంగళవారం నుండి ప్రారంభమయ్యాయి. మండల పరిధిలోని కొత్తపల్లె, భీమవరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన స్వచ్ఛత హీ సేవ కార్యక్రమాల్లో ఎంపీడీఓ సుగుణ శ్రీ ప్రత్యేకాధికారిగా పాల్గొన్నారు. గ్రామాల్లో నిర్వహించిన పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ రక్షణ, ఆరోగ్యం, మధ్యాహ్న భోజనం తదితర అంశాలపై నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో భీమవరం, కొత్తపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఎం.ప్రసన్నలక్ష్మి, బి.గీతావాణితోపాటు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వరదబాధితుల సహాయార్థం



**వెలుగోడు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి అదేశానుసారం శ్రీశైలం నియోజకవర్గ శాసన సభ్యులు బుడ్డారాజ శేఖర్‌రెడ్డి పిలుపు మేరకు విజయవాడ వరదబాధితుల సహాయార్థం కొరకు పొదుపు లక్ష్మి మహిళల ద్వారా సేకరించిన మొత్తం రూ.19,57,950లను ఏరియా కో–ఆర్డినేటర్ ఆధ్వర్యంలో పిడి వైబి శ్రీధర్‌రెడ్డి ద్వారా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డికి ఈ మొతా ్న్ని సిఎం సహాయ నిధికి ఇవ్వడం జరిగింది. వసూలుచేసిన మొత్తం మండలాల వారికి ఆత్మకూరు రూ.3,49,855, బండిఆత్మకూరు రూ.5,20,000లు, మహానంది రూ.3,45,545లు, శ్రీశైలం రూ.2,31,500లు, వెలుగోడు రూ.5,11,050లు మొత్తం రూ.19,57,950లు ఇంత పెద్ద మొత్తంను మహిళల ద్వారా సేకరించి సిఎం సహాయ నిధికి ఇచ్చినందుకు ఎమ్మెల్యే సిబ్బందిని, ఓబిలను, విఓఎలను అభినందించారు. ఈకార్య క్రమానికి పిడి వైబి శ్రీధర్‌రెడ్డి, ఏపి పుల్లయ్య, ఏపిఎం, సిసిలు, ఓబిలు, విఓఏలు పాల్గొన్నారు.

# పాఠశాలలకు వెళ్లే రహదారి బాలికలకు.. డేంజర్ బెల్..!

## : సిసి రోడ్డు కుంచించుకుపోయిన పట్టించుకోని అధికారులు

**జూపాడుబంగ్లా, సెప్టంబర్ 17, ప్రభాతవార్త**

ఆ పాఠశాలలకు వెళ్లే రహదారి బాలికలకు డేంజర్ బెల్ మోగిస్తుంది. ఆ సిసి రోడ్డుకు కూత వేటు దూరంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. రోడ్డుపై నిత్యం అధికారుల వాహనాలు తిరుగుతుంటాయి. అయితే ఆ రోడ్డుకు ఇరువైపుల కంప చెట్లు,పిచ్చి మొక్కలు పెరగడంతో కుచించుకుతని పోయింది. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని గురుకుల, ప్రభుత్వ ఉన్నత,ఆదర్శ పాఠశాలలు, కస్తూరిభా, ఎస్సీ బాలికల వసతి గ ృహాలు ఉన్నాయి. వీటితో పాటు ప్రాండజమి ఆరోగ్య కేంద్రం కూడా వుంది. నిత్యం వందలాది మంది రోగులు ఆస్పత్రికి చికిత్సల నిమిత్తం వస్తుంటారు. అత్యవసర కేసుల కోసం 108 వాహనాలు, మోటర్‌సైకిల్ వెళ్లుతుంటాయి. దారిలో మూలమలుపు పూర్తిగా కుంచికునిపోవడంతో ఎదురుగా వస్తున్న వాహనాలు కనపడకుండా పోవడంతో ప్రమాదాలు జరిగే ప్రమాదం పొంచి వుంది. కంపచెట్లు, పిచ్చి మొక్కలతో రోడ్డు మూసుకునిపోవడంతో పోకిరీలు బాలికలను ఈవ్ టీజింగ్ చేసేందుకు అడ్డగా మారింది. దీంతో బాలికలు సిసి రోడ్డుపై పాఠశాలలకు వెళ్లాలంటనే భయపడుతున్నారు. ఈవ్ టీజర్లు బాలికలను వెంబడించిన సంఘటనలు ఉన్నాయి. రోడ్డు వెంట కంప చెట్లు, పిచ్చి మొక్కలు అధికంగా ఉండడంతో బాలికలు ఈవ్ టీజర్ల ఉచ్చులో పడిపోతున్నారు. బాలికలు పాఠశాలలకు పోవాలంటనే భయం..భయంగా వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. సిసి రోడ్డు వెంట వున్న కంప,పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా వారు పట్టించుకోవడంలేదని విద్యార్థులు, ఉపాద్యాయులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు వెంట వున్న కంపచెట్లు, పిచ్చి మొక్కలను తొలగించాల్సిన అవసరం ఎంతైనా వుంది.



# మంత్రి గారూ.. నిదులు విడుదల చేసి ఆదుకోండి

**నంద్యాల, సెప్టెంబరు 17,ప్రబాతవార్తప్రతినిధి**

రాష్ట్రంలో ఏ రోడ్డు చూసిన మోకాటి లోతు గుంతలతో దర్శనము ఇస్తున్నాయి రోడ్డు మరమ్మత్తులకు నిదులు విడుదల చేసి అదుకోవాలని రాష్ట్రరోడ్డు భవనాల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి తన చాంబరులోనెల్లూరు జిల్లాకు చెందిన కోటంరెడ్డి గిరిధరరెడ్డి కొండేపి నియోజక వర్గానికి చెందిన తెలుగు దేశం పార్టి రాష్ట్ర కార్యదర్శి దామెర్ల సత్యంలు కలిసి కోరారు. మంగలవారము రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బిసిని కోంటరెడ్డి గిరిదర్‌రెడ్డి కలువగా అయనకు నెల్లూరు రూరల్ నియోజక వర్గంలోని నెల్లూతరు- ములుముడి- తాటిపిర్తిరోడు (వైనింగ్) యన్‌కెరోడ్- పెనుబర్తి వయా మాదరాజు గూడూరు రోడ్ (స్పెషల్‌రిపేర్సు) జియన్‌టిరోడ్ నెల్లూరు (స్పెషల్‌రిపేర్సు) కెయం 168-0టూ 172-7నెల్లూరు కృష్ణపట్నము పోర్టు రోడ్ (రోడ్‌సేఫ్టీ ఇంటర్ వెన్షన్స్) జియన్‌టిరోడ్ నెల్లూరు (రోడ్డుసేఫ్టీ ఇంటర్ వెన్షన్స్) కెయం 165-2టూ 172-7 నెల్లూరు ములుమూడి తటిపర్తి రోడ్‌టు సజ్జలపురం వయా గొల్లకందుకూరు రోడ్డుకు పరిపాలన అనుమతులు చ్చిఇ నిదులు



మంజూరు చేయవల్సిందిందగా కోరగా మంత్రి వెంటనే స్పందించి త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొండేపి నియోజక వర్గంలో గత ప్రభుత వ నిర్వాహకము వల్ల అసంపూర్తిగా మిగిలిన రహదారులునిర్మాణములో పాటు నియోజక వర్గంలో రోడ్డు మరమ్మతు_లు యుద్ద ప్రాతిపదిక చేయాలని కోరారు.

# ప్రభుత్వ సంస్కరణల మేరకు ప్రజలకు సేవలు

### : సబ్‌రిజిస్ట్రార్ చంద్రమౌళి



**నందికొట్కూరుటౌన్, సెప్టెంబర్ 17, ప్రభాతవార్త :**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రజలకు మర్యాదపూర్వక సేవలు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల్లో భాగంగా ఏర్పాట్లు పూర్తి చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నామని నందికొట్కూరు సబ్ రిజిస్ట్రార్ చంద్రమౌళి అన్నారు. మంగళవారం అయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఎప్పుడో బ్రిటీష్ కాలం నుంచి నేటి వరకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉన్న పోడియాలను, రెయిలింగ్‌లను తొలగించాలని వచ్చిన అదేశాల మేరకు వెంటనే కార్యాలయంలో మార్పులు చేసి సందర్శకులతో స్నేహపూర్వక వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. ప్రజల అకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు కట్టుబడి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందజేస్తామని చంద్రమౌళి పేర్కొన్నారు.

# గ్రామాలకు త్వరలో మహార్ధశ

### : ఎమ్మెల్యే గిత్తా జయసూర్య




**నందికొట్కూరు,సెప్టెంబర్ 17,ప్రభాతవార్త:**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో త్వరలోనే గ్రామాలకు మహార్ధశ కలుగుతుందని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. మంగళవారం ఈ నెల 17 నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వచ్ఛతా హి సేవా కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్వచ్ఛతా హి సేవా ర్యాలీని ఎమ్మెల్యే బస్టాండు వద్ద జెండా ఊపి ప్రారంభించి పటేల్ సెంటర్ వరకు ర్యాలీ చేశారు. స్వచ్ఛతా హి సేవా పై ప్రజలచే ప్రతిజ్ఞ చేయించి మానవహారం నిర్వహించారు. అనంతరం దేశ ప్రధాని నేరేంద్ర మోడీ 74వ జన్మదినం పురష్కారించుకొని కేక్ కట్ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు గత వైసిపి ప్రభుత్వంలో నిధులు అన్ని పక్కదారి పట్టించి పంచాయితీల వ్యవస్థ నిర్వీర్యం చేసిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారని, అందులో భాగంగా స్వచ్ఛతా హి సేవా ద్వారా కోట్లాది రూపాయలతో గ్రామల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రధానంగా పట్టణ, గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రతకు పాటు పడాలని అప్పుడే స్వచ్ఛభారత్ అవుతుందని ఆయన తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బేబి, పీడి శ్రీధర్, కౌన్సిలర్లు, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పగిడ్యాల మండలంలో స్వచ్ఛతా హిసేవా ర్యాలీ



**పగిడ్యాల, సెప్టెంబరు 17, ప్రభాతవార్త**

పగిడ్యాల మండలంలో మంగళవారం స్వచ్ఛతా హిసేవా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రత్యేక అధికారి రాజేశ్వరిపాల్గొన్నారు. పగిడ్యాల జెడ్పీపాఠశాల నుండి బస్టాండు వరకు విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. స్థానిక బస్టాండులో మానవహారం నిర్వహించారు. మండల పరిధిలోని వివిధగ్రామాలలో కార్యక్రమం నిర్వహించేందుకు పంచాయతీ ప్రత్యేక అధికారలను నియమించారు. కొన్నిగ్రామాలో ప్రత్యేక అధికారులు పాల్గొనలేదనీ ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు. స్పందించిన మండల ప్రత్యేక అధికారి రాజేశ్వరి ఎవరకి కేటాయించిన గ్రామాలలోస్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలలో పాల్గొని రోజువారి కార్యక్రమాలను పూర్తిచేసి గ్రూపుల యందు ఫోటోలను అప్లోడ్ చేయాలనీ తెలియజేశారు. పగిడ్యాల కార్యక్రమంలో ప్రత్యేక అధికారితోపాటు ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, జెడ్పీటిసి పుల్యాల దివ్య,తహశీల్దార్ శివరాముడు, మండల విస్తరణాధికారి నాగేంద్రయ్య, మండల విద్యాశాఖాధికారి-2, మురళీమోహన్‌రెడ్డి, జెడ్పీపాఠశాల హెచ్‌ఎం మధుసూధనరావు, సర్పంచ్ పెరుమాల శేషన్న, పంచాయతీ కార్యదర్శి ఉపేంద్రారెడ్డి, ఎంపిఓ మద్దిలేటి, సంకిరేణిపల్లె పంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీమతి శేషమ్మ,(ఐసిడిఎస్) లక్ష్మాపురం పంచాయతీ ప్రత్యేక అధికారి బి.వెంకటేశ్వర్లు (ఏఈపిఆర్), ప్రాతకోట శివకుమార్, (ఎఈఆర్ డబ్ల్యూఎస్) నెహ్రూనగర్ పి.సుభాన్(ఎంఈఓ 1)ఎం.గణపురం బి.మద్దిలేటి (ఎపిఓ) పి.ముచ్చుమర్రి బి.శ్రీనివాసులు (ఎపిఎం) కె.ముచ్చుమర్రి పంచాయతీ ప్రత్యేక అధికారి శ్రీమతి స్మృతి (విఎస్) ఆయాగ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఆయా గ్రామాలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జెడ్పీపాఠశాలల హెచ్‌ఎంలు, పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్య కార్యకర్తలు,అంగన్‌వాడీ కార్యకర్తలు,ఆయాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రూ.19.50కోట్లతో జలజీవన్‌మీషన్ పనులకు శంకుస్థాపన చేసిన- ఎమ్మెల్యే బీవీ

## - 15 గ్రామాలకు తాగునీరు సమస్య తీరనుంది

**గోనెగండ్ల సెప్టెంబరు 17 ప్రభాతవార్త**

గాజులదిన్నె ప్రాజెక్టు నందు రూ.19.50కోట్లతో జలజీవన్‌మీషన్ పనులను ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డా.బీవీ జయనాగేశ్వరరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ జలజీవన్ పనులు పూర్తి చేసి 15 గ్రామాలకు తాగునీటి సమస్య లేకుండా చేసా _మని ఆయన తెలిపారు. మండలం లోనిగాజులదిన్నె, పిల్లిగు ండ్ల, నెరుడుప్పల, ఒంటెదు దిన్నె, వీరంపల్లి,బొదెపాడు, కున్నూరు, పుట్టపాశం, వేముగోడు, పెద్దనేలటూరు. చిన్ననేలటూరు, కులు మాల, చిన్నమరివీడు, పెద్దమరివీడు, అలాగే ఎమ్మిగ నూరు మండలంలోని రాళ్లదొడ్డి,కడిమెట్ల, ఎర్రకోట, ఎమ్మిగనూరు గ్రామాలకు ఏప్రిల్ నెలలో పూర్తి చేసి తాగునీళ్లను అందిస్తామని ఆయన అన్నారు.తెలుగుదేశం ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమని తెలిపారు.వైసీపీ ప్రభుత్వం 5ఏళ్ల లో మాటాలకే పరిమితం ఆయ్యారని అన్నారు.గతంలో మేము చేసిన శంకుస్థాపన పనులు రద్దు చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వంకే దక్కిందని ఆయన తెలిపారు.గతంలో వైసీపీ చేసిన పనులు రద్దు చేయకుండా కూటమి ప్రభుత్వం అవే జలజీవన్ పనుల



నిధులను మంజూరు చేసి శంకుస్థాపన చేసి ప్రారంభించారు.తెలుగుదేశం అధికారంలోకి రాగనే అవ్వ,తాతలకు,వృద్దులకు,వితంతువులకు,రూ.4వేలు పింఛన్ పెంచి ఇచ్చిన ఘనత సీఎం చంద్రబాబుకే దకి ్కందని ఆయన తెలిపారు.అనంతరం విజయవాడ వరద బాధితులకు గోనెగండ్ల 11 వార్డు మెంబరు అక్బర్‌వలి రూ.5వేలు,టీడీపీ మైనారిటీ యువ నాయకులు రూ.5వేలు,చిన్ననేలటూరు నాగన్న రూ.10వేలు,అగ్రహారం శిభూషణంరెడ్డి రూ.10వేలు, గాజులదిన్నె గ్రామ కమిటి రూ.5వేలు,ఒంటెదుదిన్నె టీడీపీ గ్రామ కమిటీ రూ.5వేలు,సహాయం చేశారు.ఈకార్యక్రమంలో తహశీల్దార్ కుమారస్వామి, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, టీడీపీ మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్,ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు, గాజులదిన్నె మాజీ ఎంపీపీ హనుమంతు, నూఅహ్మద్, బేతాళ బడేసాహెబ్,భారతం రహంతుల్లా, గంజహళ్లి రంగారెడ్డి,పెద్ద లక్ష్మన్న,ఊట్ల రంగస్వామి, ఫకృద్దిన్, శ్రీనివాసులు,అడ్వకేట్ చంద్రశేఖర్, వెంకటే శ్వర్లు, రామాంజినేయులు,ఐరన్‌బండ ముల్ల బాషా, బాబునా యుడు,అలువాల సర్పంచ్ డా.భాషా తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

### - ఎమ్మెల్యే జయసూర్య



**పాములపాడు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్తః**

మండల పరిధిలోని భానుముక్కల గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కృష్ణారెడ్డి గుండెపోటుతో మరణించారు. ఈమేరకు విషయం తెలుసుకున్న నందికోట్కూరు ఎమ్మెల్యే జయసూర్య భానుముక్కల గ్రామంలోని మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి కృష్ణారెడ్డి పార్థిదేహానికి నివాళ్లు అర్పించారు. ఈసందర భంగా ఎమ్మెల్యే టిడిపి కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. అధైర్యపడవద్దని పార్టీ అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట టిడిపి నాయకలు హరినాథ్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, స్వాములు, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# శ్రీశైలక్షేత్రంలో లక్ష కుంకుమార్చన



**శ్రీశైలంప్రాజెక్టు, సెప్టెంబర్17,ప్రబాతవార్త**

పౌర్ణమి సందర్భంగా మంగళవారంనాడు శ్రీఅమ్మవారికి లక్షకుంకుమార ్చన జరిపించబడింది.ఈ లక్ష కుంకుమార్చనలో భక్తులు పరోక్ష సేవగా పాల్గోనే అవకాశం కూడా కల్పించబడింది.కాగా మొత్తం 22 మంది భక్తులు పరోక్షసేవగా ఈ కుంకుమార్చనను జరుపుకున్నారు.ఇందులో తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక,మహరాష్ట్ర,తమిళనాడు తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పూజలను నిర్వహిచంచుకోవడం జరిగింది.లక్షకుంకుమార్చనలో ముందుగా పూజసంకల్పం పఠించబడింది.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతిపూజను నిర్వహించడం జరిగింది.అనంతరం లక్షకుంకుమార్చన జరిపించబడింది.కాగా మంగళకరమైన ద్రవ్యాలలో కుంకుమకు ఎంతో ప్రాధాన్యం ఉందని,ఈ కుంకుమ ద్రవ్యముతో అమ్మవారిని అర్పించడం విశేష ఫలదాయకమని పండితులు పేర్కంటున్నారు.కాగా శ్రీశైలక్షేత్రానికి స్వయంగా విచ్చేయలేని భక్తులు వారి గోత్రనామాలతో ఆయా ఆర్జితసేవలను పరోక్షంగా జరిపించుకునేందుకువీలుగా దేవస్థానం ఈ ఆర్జితపరోక్షసేవను నిర్వహిస్తోంది.ఈ పరోక్షసేవకు భక్తులు ఆన్‌లైన్ ద్వారా రూ.1,116/-లను సేవారుసుముగా చెలి ్లంచాల్సి ఉంటుంది.భక్తులు సేవారుసుమును డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.శ్రీశైలదేవస్థానం.ఓఆర్‌జి లేదా ఏపి టెంపుల్స్.ఓపి.గోఓవి,ఇన్ ద్వారా చెల్లింపు చేయవచ్చు.ఇతర వివరములకు దేవస్థానం సమాచార కే ంద్రం పోన్ నెంబర్లు 8333901351/52/53 లను సంప్రదించవచ్చును.

# శ్రీ చౌడేశ్వరిదేవికి వైభవంగా పల్లకి మహోత్సవం

**బనగానపల్లె రూరల్, సెప్టెంబర్17, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు అమ్మవారికి వైభవంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు మాసోత్సవంలో భాగంగా మంగళవారం పౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ వేదపండితులు, అర్చకులు అనువంశిక పూజారుల ఆధ్వర ్యంలో అమ్మవారిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి ప్రత్యేక పూజలు, కుంకుమార్చనల అనంతరం ఆలయ ప్రాంగణంలో శాస్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి సేవ నిర్వహించారు. అలాగే అమ్మవారికి సహస్ర దీపాలంకరణ సేవను నిర్వహించారు. పల్లకి మహోత్సవం అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి జి.కామేశ్వరమ్మ, ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



# శ్రీశైల గిరి ప్రదక్షిణ



**శ్రీశైలంప్రాజేక్టు, సెప్టెంబర్17,ప్రభాతవార్త**

శ్రీశైలక్షేత్రంలో మంగళవారంనాడు సాయంకాలం పౌర్ణమి ఘడియలు ఉండడంతో దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమం సంప్రదాయబద్ధంగా నిర్వహించడం జరిగింది.శ్రీస్వామిఅమ్మవార్ల మహమంగళహరతుల అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేపు చేయించి ప్రత్యేక పూజలు జరిపించబడ్డాయి.తరువాత శ్రీస్వామి అమ్మవార్ల పల్లకీ ఉరేగింపుతో శ్రీశైల గిరిప్రదక్షిణ ప్రారంబం కావడం జరిగింది.ఆలయ మహద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధర మండపం,అంకాళమ్మ ఆలయం, నందిమండపం,గంగసదనం వలయదారి మీదుగా తదితర ప్రాంతాలను కలియ తిరిగి అనంతరం శ్రీగిరిప్రదక్షిణ ముగిసింది.అదే విధంగా క్షేత్రాన్ని ఆధ్యా త్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరిగింది.గిరిప్రదక్షిణ అనంతరం భక్తులందరికి శ్రీస్వామివార్ల దర్శనం కల్పించబడింది.శ్రీగిరి ప్రదక్షిణలో శ్రీశైలందేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు దంపతులు,ఏఈఓ మోహన్,పర్యవేక్షకులు హర్యానాయక్, అర ్చకస్వాములు, భక్తులు పాల్గోన్నారు.



# జిల్లాస్థాయి బాక్సింగ్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్న మదర్‌మోడల్ స్కూల్

### -మొత్తం 56 పతకాలు సాధించిన విద్యార్థులు



**అవుకు, సెప్టెంబర్ 17, ప్రభాతవార్తః**

నంద్యాలలో నిర్వహించిన జిల్లాస్థాయి సబ్‌జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో బాలుర, బాలికల విభాగాల్లో మదర్ మోడల్ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థిని విద్యార్థుల రెండు విభాగాల్లో ఓవరాల్ ఛాంపియన్‌షప్ కైవసం చేసుకున్నారని స్కూల్ కరస్పాండెంట్ ముచ్చలపురి శ్రీనివాసులు తెలిపారు. ఈపోటీల్లో బాలురు 27, బాలికలు 29 మంది మొత్తం 56 మంది పాల్గొన్నారని తెలిపారు. విద్యార్థులకు ఎం చంద్రమోహన్ బాక్సింగ్ మాస్టర్ కోచింగ్ ఇచ్చారని, బాలికల విభాగంలో 9 బంగారు పతకాలు, 10 వెండి, 10 ఇత్తడి పతకాలు, బాలుర విభాగంలో 6 బంగారు పతకాలు, 10 వెండి పతకాలు, 11 ఇత్తడి పతకాలు మొత్తం 56 పతకాలు విద్యార్థులు సాధించారని తెలిపారు. జిల్లాస్థాయిలో సబ్ జూనియర్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌ను ఓవరాల్‌గా బాలురు, బాలికలు సాధించడం పట్ల కరస్పాండెంట్ హార్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు మానసికంగా శారీరకంగా ఉల్లాసాని ్న ఇస్తాయని అదేవిధంగా జిల్లాస్థాయి నుండి రాష్ట్రస్థాయికి జాతీయ స్థాయికి, అదేవిధంగా అంతర్జాతీయస్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. పతకాలు పొందిన విద్యార్థిని విద్యార్థులను, కోచింగ్ ఇచ్చిన మాస్టర్‌కు అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్కూల్ డైరెక్టరు రామసుబ్బమ ్మ, ప్రిన్సిపాల్ సాయి కృష్ణవేణి, ప్రధానోపాధ్యాయులు మురళీమోహన్, ఉపాధ్యాయులు విజయ్, మద్దిలేటి, కొండన్న, మధు, విజయ్‌కాంత్, కంబగిరి, ఓబులేసు, ఉపాధ్యాయునిలు సుగుణ, తేజశ్వి, ఉషా, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

## - అసెంబ్లీ కన్వీనర్ బివి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదానం శిబిరం విజయవంతం

**బనగానపల్లె, సెప్టెంబర్17, ప్రభాతవార్త:**

బనగానపల్లె పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బనగానపల్లె నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బి.వి.సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గాధంశెట్టి వేణుగోపాల్ పాల్గొన్నారు. అలాగే భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు కేక్‌కట్ చేసి బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగిందని దాదాపుగా 50 మంది బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి రక్తదానం చేయడం జరిగింద న్నారు. ప్రపంచ దేశాలకే నాందిగా భారతదేశాన్ని ముందుకు తీసుకువెలుతూ అట్టడుగు పేద ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించా



లని నిరంతరం కృషి చేస్తూ దేశ సంక్షేమం, అభివృద్ధిని ముందుకు తీసుకువెలుతూ భారతదే శాన్ని ప్రపంచానికి పెద్దన్న పాత్రలా చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అన్నారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకుంటూ నిండు నూరేళ్ల సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ యాదవ్, మండల అధ్య క్షులు యాదగిరి, కొలిమిగుండ్ల, అవుకు మండల నాయకులు రామసుబ్బయ్య, హరికృష్ణ, విష్ణు, నాగేశ్వరరావు, సతీష్, స్వామి, మైనార్టీ రాష్ట్ర నాయకురాలు చాందిని, జిల్లెల్ల శివరామిరెడ్డి, నందవరం వెంకటేశ్వర్లు యాదవ్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు కర్రా సుబ్బారెడ్డి, చంద్రమోహన రెడ్డి, గోపాల్, మహేష్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.